# రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం








**పర్యాటక ప్రాంతాలలో పర్యటించి మానసిక ఉల్లాసాన్ని పొందండి.**
**ప్రపంచంలో లేనివి మనరాష్టం లో వున్నాయి.**
**సంపాదన ముఖ్యం కాదు.**
**పకృతి అందాలను తిలకించి ఆయుష్షులు పెంచికోండి.**
**సహజసిద్ధమైన అందాలతో వీక్షకులను ఓలలాడిస్తున్న లక్నవరం సరస్సులో మరో కలికితురాయి చేరింది.**
**పర్యాటకులకు స్వర్గధామం..**
**లక్నవరంలో ఇప్పటికే రెండు ద్వీపాలు అందుబాటులో ఉండగా..**
**ఇప్పుడు మూడో ద్వీపం అందుబాటులోకి వచ్చింది.**
**టీజీటీడీసీ,ఫ్రీకోట్స్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో 7 కోట్ల రూపాయలతో నిర్మించిన మూడవ ఐల్యాండ్ ను ప్రారంభించిన ...ప్రొహిబిషన్అండ్ ఎక్సైజ్, పర్యాటకం,సంస్కృతి,పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగుప్రతినిధి,నవంబర్20(తరంగాలు):** రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని,రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ములుగు జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రొహిబిషన్,ఎక్సైజ్, పర్యాటకం,సంస్కృతి ,పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామం లక్నవరం జలాశయంలో రూ. 7 కోట్ల వ్యయంతో 3 ఎకరాల విస్తీర్ణంలో టీజీటీడీసీ, ఫ్రీకోట్స్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన మూడో ద్వీపాన్ని (ఐలాండ్ ను?) ప్రొహిబిషన్,ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో **మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...** సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ పర్యాటక శాఖ కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లాలో రామప్ప, లక్నవరం లాంటి సరస్సులు ఉండటం పాటు దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన సమ్మక్క సారలమ్మ జాతర ఇక్కడి జిల్లాకు గుర్తింపు తెచ్చి పెడుతుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దుతామని, పర్యాటకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులకు పెద్దపేట వేస్తున్నామని పేర్కొన్నారు.ఐలాండ్ అనుభూతి పొందేందుకు అండమాన్, మాల్దీవులు లాంటి సుదూర ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తెలంగాణలో కూడా ఇలాంటి ఓ అందమైన టూరిజం స్పాట్ ను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చామన్నారు.ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలైన మాల్దీవులు,శిమ్లా,మున్నార్ వంటి ప్రాంతాలను తలపించేలా ఈ ద్వీపాన్ని





సుందరీకరించారని చెప్పారు. చూసినంత దూరం నీరు, చుట్టూ పచ్చని కొండలు మధ్యలో 12 దీవులతో ప్రకృతి అందాలను కలబోసుకున్న లక్నవరానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని తెలిపారు.దేశంలో ఎక్కడి లేని విధంగా మన రాష్ట్రంలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ఇక్కడి ఐలాండ్ ప్రాంతాలు చెప్పు దగ్గవిగా ఉన్నాయని అన్నారు. లక్నవరం సరస్సులో 12 ద్వీపాలు ఉండగా ఇప్పటికే రెండు ద్వీపాలలో కాటేజ్ ల నిర్మాణం పూర్తి పూర్తి చేయగా మూడవ ద్వీపంలో చూడముచ్చటగా కాటేజ్ ల నిర్మాణం పూర్తి చేయగా దానిని నేడు అంకురార్పణ చేస్తున్నామని అన్నారు. ఫ్రీకోట్స్ సంస్థ మూడు ఎకరాల స్థలంలో అన్ని వసతులతో నిర్మాణ పనులు పూర్తి చేశారని, ఐదు సంవత్సరాల పాటు సంస్థ వారి ఆధ్వర్యంలో పర్యాటకులకు వసతులు కల్పిస్తారని అన్నారు. వచ్చే ఆదాయంలో సంస్థ వారు పర్యాటక శాఖకు పదిహేను శాతం నిధులు ఇస్తారని, ఐదు కాటేజీల వద్ద కాటేజీల ముందు అనుసంధానం చేస్తూ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని పర్యాటకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి డబ్బులను వృధా ఖర్చు చేసుకోకుండా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి ఉల్లాసాన్ని పొంది తమ ఆయుష్షును పెంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వాని 250 కోట్ల రూపాయలు కేటాయించాలని విన్నవించడం జరిగిందని, హైదరాబాదులో ముఖ్యమంత్రి మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్న విధంగానే రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సుందరీకరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితం చిన్నదని సంపాదనే ద్యేయంగా కాకుండా పకృతి అందాలను వీక్షించి మనసుకు ఉల్లాసం కలిగించాలని అన్నారు. లక్నవరం అటవీ ప్రాంతంతో కూడి ఉండటంతో పాటు గుట్టలు, ఎటు చూసినా నీటి ప్రాంతం నీటి ప్రాంతాల్లో ద్వీపాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయనన్నారు.

**మంత్రి సీతక్క మాట్లాడుతూ...** జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చొరవ చూపుతున్నారని, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ 100 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యటించిన ప్రతి ఒక్కరికి 30 శాతం ఆయుష్ పెరుగుతుందని అన్నారు. పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పర్యాటకులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సూచించారు.

**పర్యటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ** గత పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో పర్యాటక ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, పిపిబి మాడల్ తరహాలో పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దామని అన్నారు.

**మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ** ఈనెల 26 నుండి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలలో పర్యాటక ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరీష్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,బ్లాక్, మండల,గ్రామ,నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరోధకులు బీఆర్ఎస్ నాయకులు

**పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వరంగల్ కు చేసింది ఏమీ లేదు**
**చరిత్ర హీనులుగా మిగలొద్దు**
**వరంగల్ అభివృద్ధి కోసం మాకు సహకరించండి**
**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు....**


**వరంగల్ ప్రతినిధి,నవంబర్ 20(తరంగాలు):** తెలంగాణ అభివృద్ధి నిరోధకులు,విద్రోహులు ఎవరన్నా ఉన్నారంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు మాత్రమే అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.బుధవారం హనుమకొండ డిసిసి భవన్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎంపీ కడియం కావ్య,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అదితిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మంగళవారం జరిగిన ఇందిర మహిళ శక్తి సభకి వచ్చిన ఆదరణ చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకుల గుండెలో రైలు పరిగెత్తునాయన్నారు.జిల్లా లో పికినిక్ వెళ్ళడానికి ఒక పార్క్ లేదు కానీ బిల్లా,రంగా నియోజకవర్గాలలో మాత్రం ట్యాంక్ బండ్,పార్కు అభివృద్ధి చేసుకున్నారని, అప్పుడు ఇక్కడున్న నాయకులు మాత్రం మొద్దు నిద్రపోతూ చూసుకుంటూ ఉన్నారని అన్నారు.ముఖ్యమంత్రి ఒక మంచి సదుద్దేశంతో మూసినది ప్రక్షాళన చేస్తుంటే దానిమీద ఈ చీకటి మిత్రులు బిఆర్ఎస్, బిజెపి నాయకులు దాని మీద కూడా దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.హైదరాబాద్ నుండి డ్రామారావు స్క్రిప్ట్ రాసిస్తే ఇక్కడున్న నాయకులు ప్రెస్ ముందు కూర్చొని ఆ స్క్రిప్టు ను చదువుతున్నారని ఎద్దేవా చేశారు.గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప వరంగల్ జిల్లాకు చేసింది ఏది లేదన్నారు.వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛాయన ఎయిర్పోర్ట్ ను గత ప్రభుత్వ పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలోపే రైతులను ఒప్పించి భూసేకరణ చేయించి సుమారు 205 కోట్ల రూపాయల కేటాయించడం జరిగిందన్నారు.మీ ఓటమి వలన తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్, కెటిఆర్,కవిత,హరిష్ ల ఉద్యోగాలు కోల్పోయారు తప్పా ఏమీ అనర్దాలు జరగలేదన్నారు.అంతేకానీ మన నాయకుడు చావు నోట్లో తలకాయ పెట్టాడని పెద్దపెద్ద





మాటలు మాట్లాడకుండా ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వరంగల్ అభివృద్ధి కోసం మాకు సహకరించండి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఈగ మల్లేశం ఆశీస్సులు



**వర్ధన్నపేట,నవంబర్ 20(తరంగాలు)**

:కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తన బాల్య మిత్రుడి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పులుగు చంద్రా రెడ్డి కూమార్తె స్రంవంతి-చంద్ర శేఖర్ రెడ్డి వివాహం బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్గార్డెన్స్ లో జరిగింది.ఈ వివాహా మహొూత్సవానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరితో పాటు సిలువేరు కుమార స్వామి, పింగిళి రమేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజాలు, మేద బాబు, వెంకట్ నర్సు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం

# అత్యధిక ప్రాధాన్యత



ఏజెన్సీ గ్రామాలకు బ్రిడ్జి నిర్మాణాలతో పాటు రోడ్డు నిర్మాణ పనులు.
అంగన్‌వాడీలో పిల్లలకు ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ పంపిణీ.
కల్లు గీత కార్మికులకు కటమయ్య సెఫ్టి కిట్స్ పంపిణి.
ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం.
5 కోట్ల 45 లక్షల నిధులతో రోడ్ల ప్రత్యేక మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క




**ములుగుప్రతినిధి,నవంబర్20(తరంగాలు):** రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టనున్న నూతన రోడ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన రోడ్ల ప్రత్యేక మరమ్మతుల పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతొ కలసి శంకుస్థాపన చేశారు.అనంతరం లక్ష్మి దేవిపేట గ్రామము లోని అంగన్వాడీ కేంద్రము లో రాష్ట్రములో మొట్ట మొదటి సారిగా అంగన్వాడీ కేంద్రాల పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు ఎక రూప దుస్తుల పంపిణీ ప్రారంభించడం లో భాగంగా అంగన్వాడి పిల్లలకి యూనిఫామ్ ఇవ్వడమే కాకుండా ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ పంపిణీ మంత్రి చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా రాష్ట్రంలో 12 వేల కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి నిర్ణయం తీసుకొని నిధులు సైతం కేటాయించడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను జాతీయ రహదారులకు అనుసంధానం చేయడానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోడ్డు సౌకర్యం ఏర్పడినప్పుడే వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది వసతుల కల్పన అభివృద్ధి చెందుతుందని అన్నారు.



సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో పాటు రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఇప్పటివరకు 20 లక్షల మందికి రైతుల రుణాలు మాఫీ చేసామని,రానున్న రోజులలో రైతు భరోసా అందిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తాము ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు.రాష్ట్రములో మొట్ట మొదటి సారిగా అంగన్వాడీ కేంద్రాల పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు ఎక రూప దుస్తుల పంపిణీ ప్రారంభించడం లో భాగంగా,గతములో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి పిల్లలకి యూనిఫామ్ ఇవ్వడమే కాకుండా ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ ఇవ్వడం జరిగిందనీ,ప్రైవేట్ స్కూల్ దీటుగా ఇంగ్లీష్ మీడియం చెప్పడం జరుగుతుందనీ, పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె అన్నారు.ఈ సందర్భంగా అక్షరాభ్యాసం, అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు సీమంతం చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా శిశు సంక్షేమ అధికారిని కె. శిరీష,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానో త్ రవి చందర్,మండల అధికారులు,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీసూపర్ వైజర్లు,టీచర్లు, లబ్ధి దారులు,గర్భిణీ స్త్రీలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





